**Sample Question Paper (2022-23)**
**Subject: Telugu (007)**
**Class: X**

Time: 3 Hrs. Max Marks: 80m

**General Instructions:**

1. The question paper contains 4 sections.
2. Total 80 marks
3. Section-A Reading Comprehension,
   Section-B Grammar,
   Section-C Literature,
   Section-D Creative writing.

---

## భాగము - ఏ

**1. కింది గద్యభాగములను చదివి ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.** **5×1=5**

**ఏ)** తెలుగు సాహితీ జగత్తులో కమ్మని కవితాత్మ శోభించే కావ్యప్రసూనాలు విరియించిన విదుషీ మణులెందరో ఉన్నారు. పురుషులకు తీసిపోని విధంగా రసభావ బంధురములైన కావ్యరచనలు చేసి విశ్వమానవ హృదయాలను రంజింపజేశారు. " ముదితల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్" అన్నారు చిలకమర్తి. నేర్వవలసిన పనిలేకుండా సహజ ప్రతిభా వ్యుత్పత్తులు కలిగి, వాసికెక్కిన కవయిత్రులు వివిధ శాస్త్ర పురాణాది గ్రంథాలు చదివి, పారంగతులైన కోమలాంగులు ఎందరో ఉన్నారు. వేదకాలము నాటికే అపాల, శాశ్వతి, గార్గి, మైత్రేయి, సులభ మొదలైన వారు పండిత సభలలో పాల్గొని పేరు పొందినట్లు తెలుస్తోంది.

సంస్కృత కవి వరేణ్యుడు దండిచే, సరస్వతిచే మెప్పుపొందిన నీలభట్టారక అనే నామాంతరము గల నిజ్జక, భోజరాజు పట్టమహిషి లీలావతి మొదలైన కవయిత్రులు అనేకులు చక్కని రచనలు చేసినట్లుగా తెలుస్తుంది. పదకవితా పితామహునిగా పేరుపొందిన తాళ్ళపాక అన్నమాచార్యుని పెద్ద భార్య తాళ్ళపాక తిమ్మక్క మధుర మంజులమగు మంజరీ ద్విపద ఛందస్సులో సుభద్రాకళ్యాణం అనే కావ్యం రచించింది.అయితే కావ్యం వెలుగులోకి రాక పూర్వమే మొల్ల రామాయణమే ప్రథమాంధ్ర కావ్యమని, మొల్లయే తొలి తెలుగు కవయిత్రి అని సాహిత్యకారులు భావించారు. కానీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి కృషి ఫలితంగా18వ శతాబ్ది వరకు విశేషాదరణ పొంది తరువాత కనుమారుగైన కావ్యము బయల్పడినది.దీనితో ప్రథమాంధ్ర కవయిత్రి తిమ్మక్కయే యని స్థిరపడింది.

**ప్రశ్నలు:**

i) ప్రథమాంధ్ర కవయిత్రి ఎవరు ?

అ) మైత్రేయి . ఆ) సులభ . ఇ) మొల్ల . ఈ) తిమ్మక్క .

ii) సుభద్రాకళ్యాణం వ్రాసినది ఎవరు ?

అ) లీలావతి . ఆ) తిమ్మక్క . ఇ) అపాల . ఈ) గార్గి .

iii) ' వాసికెక్కిన ----- జాతీయానికి అర్థం రాయండి.

అ) బాగా వాచిపోయినా ఆ) ప్రఖ్యాతిగాంచిన ఇ) అప్రతిష్ఠపాలైన ఈ) కనుమరుగైన

iv) దండిచే మెప్పు పొందినది ఎవరు ?

అ) అపాల. ఆ) నీలాభట్టారక. ఇ) మైత్రేయి ఈ) సులభ.

v) పదకవితా పితామహుడు ఎవరు?

అ) భోజరాజు ఆ) చిలకమర్తి. ఇ) ప్రభాకర శాస్త్రి. ఈ) అన్నమాచార్యులు.

**బి)** విద్వాన్ విశ్వం 1915 అక్టోబర్ 21న అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో జన్మించాడు. శ్రీమతి లక్ష్మమ్మ మీసరగండ ముని రామాచార్యులు వీరి తల్లిదండ్రులు. విశ్వరూపాచారి వీరి పూర్తిపేరు. విశ్వం స్వగ్రామంలో సంప్రదాయ పద్ధతుల్లో తెలుగు, సంస్కృత భాషా సాహిత్యాలను అధ్యయనం చేశాడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో విద్వాన్ పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యాక విద్వాన్ విశ్వం అని అందరూ పిలవడం ప్రారంభించారు. కాశీలోని హిందూ విశ్వవిద్యాలయంలో సంస్కృత భాషలో పరిశోధన చేస్తూ అస్వస్థత వల్ల వదిలేశారు . వేటూరి ప్రభాకర శాస్త్రి ఆధ్వర్యంలో కుమార సంభవం, రఘువంశం , మేఘసందేశం, శిశుపాల వధ, కాదంబరి, కిరాతార్జునీయం, దశకుమార చరిత్ర, రాజతరంగిణి , కథా సరిత్సాగరం వంటి ప్రసిద్ధ

సంస్కృత కావ్యాలను సరళమైన తెలుగులోకి అనువదించాడు. 20 ఏళ్ళ వయసులో తన తొలి కావ్యం ‘ విరికన్నె' తో ప్రారంభించి , విలాసిని , పేదరాలు, మహా శిల్పి, పెన్నేటి పాట, ఒక నాడు , మహా సంకల్పం, మానవుడు వంటి కావ్యాలు మలిచారు. కమ్యూనిస్టు సిద్ధాంతం, ఫాసిజం, రష్యా నాయకులను గురించి వ్యాసాలు రాశారు. నవలలు, కథలు, నాటకాలు అనువదించారు. బాలల కోసం గేయ కథలు రూపొందించారు. సంస్కృతంలో మాట్లాడటం విద్వాన్ విశ్వం కి వేడుక. హైదరాబాదులో 'మీజాన్ పత్రికలో‘ ఉప సంపాదకుడిగా 1945లో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన విశ్వం , తర్వాత ప్రజాశక్తి, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, ఆంధ్ర పత్రిక , ఆంధ్రజ్యోతి లలో పనిచేస్తూ , నలుపు – తెలుపు, అవి - ఇవి , ఇవ్వాళ పేర్లతో శీర్షికలు నిర్వహించారు.’ మాణిక్యవీణ ‘ శీర్షికను 24 సంవత్సరాలు నిర్వహించారు. ఆంధ్రప్రభ నుండి పదవి విరమణ చేసిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రచురణల1కు ప్రధాన సంపాదకునిగా చివరి వరకు పనిచేశారు.

i) ఏ భాష మాట్లాడటం విశ్వం గారికి వేడుక .

అ) తెలుగు ఆ) సంస్కృతం. ఇ) కన్నడం ఈ) మలయాళం.

ii) విశ్వం నిర్వహించిన ప్రసిద్ధ పత్రిక శీర్షిక ఏది.

అ) మాణిక్యవీణ ఆ) పెన్నేటి పాట. ఇ) లేపాక్షి బసవయ్య ఈ) పైవేవీ కాదు

iii) హైదరాబాదు నుండి వెలువడే ఏ పత్రికలో విద్వాన్ విశ్వం పని చేశారు.

అ) ఆంధ్రప్రభ. ఆ) ఆంధ్ర పత్రిక ఇ) మీజాన్ పత్రిక ఈ) మీజాన్ పత్రిక

iv) మీసరగండ విశ్వరూప చారి కి విద్వాన్ విశ్వం అనే పేరు ఎలా వచ్చింది.

అ) విద్వాన్ పరీక్ష పాస్ అయ్యాక. ఆ) పీయూసీ పాసయ్యాక

ఇ) ఎస్.ఎస్.ఎల్ సీ. పాసయ్యాక. ఈ) భాషాప్రవీణ పాసయ్యాక

v) విద్వాన్ విశ్వం అస్వస్థత వల్ల వదిలేసిన పని ఏమి.

అ) సంస్కృత భాషలో పరిశోధన ఆ) ఆంధ్రజ్యోతి లో పనిచేయడం

ఇ) పెన్నేటి పాట రాయడం ఈ) పైవేవీ కాదు

**2. కింది గద్యభాగములను చదివి ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

**5 ×1 = 5**

**ఎ)** జీవితము, పర్యావరణాల అనుబంధం ప్రగాఢమైనది. సమస్త ప్రాణికోటి జీవితం పర్యావరణంపై ఎంతగానో ఆధారపడి ఉంటుంది. మన శరీరం, బుద్ధి, శక్తియుక్తులు, అనేక విశిష్ట లక్షణాలన్నీ పర్యావరణం మూలానే రూపుదిద్దుకొని, వృద్ధిచెంది, సుస్థితిని పొందుతున్నాయి. నిజానికి ప్రాణికోటి జీవనం, పర్యావరణం ఎంత సన్నిహితంగా ఉంటాయంటే, ఆ రెండింటి పరస్పర సుస్థితి తప్పనిసరి.

మానవులకు జీవాన్ని ప్రసాదించి, పరిపోషించేందుకు ప్రకృతి మనకు అనుగ్రహించిన రక్షణకవచమే పర్యావరణం. ప్రకృతి వనరులే పర్యావరణకు మూలకందం. అడవులు, నేల, కొండలు, నదులు, నీటి ఊటలు, ఎడారులు, విశాలమైన బయళ్లు, లోయలు, రంగు రంగు పక్షులు, జంతువులు, పరిశుద్ధజలాలతో నిండిన నదులు, ప్రవాహాలు ప్రకృతిలో సమృద్ధంగా నెలకొని ఉన్నాయి. వీటితోపాటు సుగంధవాయు వీచికలు, ప్రాణశక్తినిచ్చే వర్షాలను కురిపించే మేఘాలతో ప్రకృతి వనరులు నిండి ఉన్నాయి. మానవాళికి ఐశ్వర్యాభివృద్ధులను, మనశ్శాంతిని ప్రకల్పించేందుకు సంతులితమైన పర్యావరణాన్ని ప్రకృతే అనుగ్రహిస్తుంది. అయితే ప్రకృతి యొక్క ఈ సమతుల్యత క్రమేపి దెబ్బతింటున్నది. ఆశ్చర్యమేమిటంటే మానవులు ప్రకృతి ప్రసాదించిన వనరులను ముందుచూపు లేకుండా అనాలోచితంగా దోచుకోవడం వల్ల పర్యావరణ వ్యవస్థ మొత్తం తన సమతుల్యతను కోల్పోతున్నది. ఇందువల్ల వందలాది సంవత్సరాల మునుపటి మంచుయుగం పునరావృత్తం కావటమో, ఉత్తర దక్షిణ ధృవాలలోని దట్టమైన మంచుపొరలన్ని కరిగిపోయి పట్టణాలను, అడవులను, పర్వతాలను, జంతు జాలాన్ని, క్రిమికీటకాలను విధ్వంసకర తరంగాలు ముంచెత్తివేసే ప్రమాదం పొంచి ఉన్నది.

వాతావరణ కాలుష్యం, సమతుల్యత లేకపోవడం అన్న దు:స్థితులు మనమే చేజేతులా చేసిన అకృత్యఫలాలని చెప్పాలి. ఈ సమతుల్యతా లోపం వల్ల భూ వాయు జల శబ్దకాలుష్యాలూ ఏర్పడుతున్నాయి. వాతావరణ కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, ఉదర రోగాలు, చూపు, వినికిడి తగ్గిపోవడం, మానసిక ఆందోళనలు, ఒత్తిడి మూలాన సంభవించే ఇతర వ్యాధులు కలుగుతాయి. భూమిపై మానవాళి మనుగడ నిమిత్తం ప్రకృతికి, జీవజలానికి మధ్య ఒక చక్కని సమతుల్యత, సమన్వయం సాధింపబడాలని మనందరికీ తెలుసు. భూమి సమస్తం పైరుపొలాలతో నిండిపోకుండా

ఉండేందుకు శాకాహారులైన జంతువులు ఆవశ్యకమవుతాయి. ఆ జంతువుల సంఖ్యను నియంత్రించేందుకు మాంసభుక్కులైన జంతువులుండటం వల్ల సమతుల్యత సాధింపబడుతున్నది.

**ప్రశ్నలు.**

i) పర్యావరణం వల్ల ఏ ఏ అంశాలు రూపుదిద్దుకుని వృద్ధిచెందాయి ?

అ) మన శరీరం , బుద్ధి   ఆ) సమస్త ప్రాణికోటి జీవితం   ఇ) శక్తియుక్తులు   ఈ) పై వన్నీ

ii) పర్యావరణం కు మూలకందం అనదగినవి ఏవి ?

అ) ప్రకృతివానరులు   ఆ) మానసిక ఆందోళన   ఇ) పరిశుద్ధజలాలతో నిండిన నదులు   ఈ) అ , ఇ

iii) మానవుని అకృత్యాలకు ఫలితం ఏమిటి ?

అ) భూమి సమస్త పైరు పొలాలతో నిండడం   ఆ) ప్రకృతికి, జీవజలాలకి సమతుల్యత

ఇ) సమతుల్యత లోపించడం.   ఈ) పరిశుద్ధజలాలు

iv) వాతావరణ సమతుల్యత లేక పోవడం వల్ల కలిగే అనర్థాలు ఏవి ?

అ) భూ కాలుష్యం   ఆ) వాయు కాలుష్యం   ఇ) వాతావరణ కాలుష్యం   ఈ) పై వన్నీ

v) ' మూలకందం ' ----- ఈ జాతీయానికి అర్థం రాయండి.

అ) ప్రధాన లోపం.   ఆ) ప్రధాన ఆధారం   ఇ) ప్రముఖ దినం.   ఈ) ప్రాముఖ్యత లోపించడం.

**బి)** అనాదిగా భారతదేశం సాగించిన విదేశీ వాణిజ్యంలో ఆంధ్రదేశం ముఖ్య భాగస్వామిగా ఉండేది. ' ది పేరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' అనే గ్రీకు గ్రంథంనుండి, టాలేమీ రచనల నుండి ఘంటశాల, కోడూరు మొదలైన రేవు పట్టణాలను గురించి వాటి ఎగుమతి దిగుమతులను గురించి వివరాలు లభిస్తున్నాయి. ఆ వాణిజ్యానికి తద్వారా ఆంధ్రదేశం ఆర్జించిన లాభాలకు నిదర్శనంగా ఆంధ్రదేశం నలుమూలలా రోమన్ చక్రవర్తుల నాణేలు లభించాయి. కాకతీయ రెడ్డి యుగాల్లో మోటుపల్లి విదేశీ వాణిజ్యానికి , తద్వారా ఆంధ్రదేశం ఆర్జించిన లాభాలకు నిదర్శనంగా ఆంధ్రదేశం నలుమూలలా రోమన్ చక్రవర్తుల నాణేలు లభించాయి. కాకతీయ రెడ్డియుగాల్లో మోటుపల్లి విదేశీ వాణిజ్యానికి కేంద్రం కాగా కుతుబ్షాహి కాలంలో మచిలీపట్నం, నర్సాపురం రేవులు విదేశీ వాణిజ్యం ద్వారా అంతర్జాతీయ ప్రఖ్యాతినార్జించాయి.

మధ్యయుగంలో తూర్పు పశ్చిమ దేశాల మధ్య వాణిజ్యం చాలా వరకు అరబ్బుల చేతుల్లోఉండేది. ఐరోపా విపణి వీధుల్లో అరబ్బు వర్తకులు పెద్ద ఎత్తున లాభాలు గడిస్తుండే వారు. నాటి వాణిజ్యం కొంత సముద్రమార్గాల ద్వారా మరికొంత భూమార్గాల ద్వారా జరుగుతూ ఉండేది. ఈ మార్గాలకు నల్ల సముద్రం ముఖ ద్వారంలో తూర్పు రోమన్ (బైజాన్ టయిన్) సామ్రాజ్య రాజధానియైన కాన్ స్టాంట్ నోపిల్ నగరం కూడలి.ఐరోపా వర్తకులు అరబ్ మధ్య వర్తులను తొలగించి , తూర్పు దేశాలకు సముద్ర మార్గం పరిశోధించాలని తీవ్ర ప్రయత్నాలను ప్రారంభించారు. ఇదే సమయంలో అటోమన్ తురుష్కులు 1452 లో కాన్ స్టాంట్ నోపిల్ నగరాన్ని ఆక్రమించి తూర్పు పశ్చిమ దేశాల మధ్య వాణిజ్యానికి ఆటంకం కలిగించారు. ఇది జరిగిన అనతి కాలానికే ఐరోపా నావికుల ప్రయత్నాలు ఫలించి పోర్చుగీసు నావికుడైన వాస్కోడిగామా 1498లో ఆఫ్రికా ఖండం చివరనున్న గుడ్ హోప్ అగ్రాన్ని చుట్టి హిందూమహాసముద్రంలోకి ప్రవేశించి గుజరాత్ వర్తకుల సాయంతో భారతదేశం పశ్చిమ తీరంలోని కళ్ళికోలు రేవు చేరినాడు. ఐరోపాకు, ఇండియాకు మధ్య గుడ్ హోప్ మార్గం ఏర్పడింది. ఇది ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ సంఘటన. నాటి నుండి క్రమంగా ప్రపంచ వాణిజ్యం అరబ్బుల చేతుల నుండి ఐరోపా జాతీయుల పరమయింది. మధ్య ధరా సముద్ర ప్రాంత రాజ్యాలు ప్రాధాన్యం కోల్పోయి, అట్లాంటిక్ మహా సముద్ర తీర దేశాల ప్రాధాన్యం పెరిగి నూతన ప్రపంచ (అమెరికా ఖండ) పరిశోధకు దారి తీసింది. రాజకీయంగా, సాంస్కృతికంగా ఐరోపా విస్తరించడానికి గుడ్ హోప్ మార్గం తోడ్పడినందున ఆ మార్గ పరిశోధనతోనే ప్రపంచ చరిత్రలో ఆధునిక యుగారంభం జరిగిందని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

**ప్రశ్నలు.**

i) కుతుబ్షాహి కాలంలో ప్రసిద్ధిచెందిన రేవు పట్టణాలు ఏవి ?

అ) ఘంటశాల , నర్సాపురం   ఆ) మోటుపల్లి , కోడూరు

ఇ) మచిలీపట్నం , నర్సాపురం   ఈ) కోడూరు , ఘంటశాల

ii) కాన్ స్టాన్ట్ నోపిల్ నగరాన్ని ఆక్రమించింది ఎవరు?

అ) అరబ్బులు.   ఆ) తూర్పు రోమన్లు   ఇ) అటోమన్ తురుష్కులు   ఈ) కుతుబ్ షాహిలు

iii) వాస్కోడిగామా ఎవరు ?

అ) ఐరోపా నావికుడు   ఆ) పోర్చిగీస్ నావికుడు   ఇ) అరబ్బు నావికుడు   ఈ) ఆఫ్రికా నావికుడు

iv) తూర్పు దేశాలకు సముద్ర మార్గం కనుక్కోవాలని ప్రయత్నించింది ఎవరు ?

అ) తూర్పు రోమన్లు ఆ) ఐరోపా వర్తకులు ఇ) అరబ్బు వర్తకులు ఈ) గ్రీక్ వర్తకులు

v) గుడ్ హోప్ మార్గం ఏర్పడింది ఎక్కడ ?

అ) పశ్చిమ దేశాల మధ్య ఆ) తూర్పు , పశ్చిమ దేశాల మధ్య

ఇ) ఐరోపా , పశ్చిమ దేశాల మధ్య ఈ) ఐరోపాకు , ఇండియాకు మధ్య

## భాగము - బి

**3. కింది ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి.** **4×1=4**

i) " ఈ కార్యము కర్తృవాచి మువర్ణకమునకు కలుగదు " -------- ఈ సూత్ర ఉదాహరణ ఏది

అ) ఖర్చుపెట్టి ఆ) హయముపడి ఇ) విశదపఱచు ఈ) అ , ఇ

ii) సంస్కృతంతో సమాన మైన శబ్దాలు

అ) తెలుగు శబ్దాలు ఆ) తద్భవ శబ్దాలు ఇ) తత్సమ శబ్దాలు ఈ) సంస్కృత శబ్దాలు.

iii) ఏ ఏ శబ్దాలలో ఱ , డ లకు అచ్చు పరమైతే ద్విరుక్తటకారం వస్తుంది.

అ) కుఱు - చిఱు - కడు - నుడు - నిడు ఆ) కఱు - చిఱు - నాడు - నిడు - నడు

ఇ) కుఱు - చిఱు - కడు - నడు - నిడు ఈ) కుఱు - సిఱు - కడు - నడు - నిడు

iv) త్రికసంధి ఉదాహరణ

అ) అక్కయ్య. ఆ) ఇద్దరి. ఇ) అశ్శరము. ఈ) పై వన్నీ

v) " పేదాది శబ్దంబులకు ఆలు శబ్దం పరంబగునపుడు కర్మధరాయమున రుగాగమంబగు " ----- ఈ సూత్ర ఉదాహరణను గుర్తించండి

అ) బీదరాలు. ఆ) ధనికురాలు. ఇ) గేస్తురాలు. ఈ) అ , ఇ

**4. కింది ఛందస్సుకు చెందిన ప్రశ్నలలో నాలుగు ప్రశ్నలకు జవాబులు గుర్తించండి..** **4×1=4**

" అనువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా భక్తచింతామణీ "

i) పై పద్యపాదంలో నాలుగవ గణము ఏది ?

అ) భగణము ఆ) నగణము ఇ) సగణము ఈ) తగణము

ii) పై పద్యపాదంలో ఏ అక్షరాల మధ్య యతి మైత్రి చెల్లును ?

అ) అ - దే. ఆ) అ - వా. ఇ) ను - వా. ఈ) అ - భ

iii) పై పద్యపాదం ఏ వృత్తపద్యానికి చెందినది ?

అ) శార్దూలం. ఆ) ఉత్పలమాల ఇ) మత్తేభం. ఈ) చంపకమాల

iv) వృత్తపద్యాలలో చివరి అక్షరం ఏది ఉంటుంది ?

అ) లఘువు ఆ) లఘువు , గురువు ఇ) గురువు ఈ) అ , ఇ

v) పై పద్యపాదంలో మొదటి రెండు లఘువులను గురువుగా మార్చినచో ఏ వృత్త పాదం అవుతుంది?

అ) చంపకమాల. ఆ) ఉత్పలమాల ఇ) మత్తేభం ఈ) శార్దూలం

**5. కింది ప్రశ్నలలోనాలుగింటికి క్రింద ఇవ్వబడిన సమాధానాలను గుర్తించండి.** **4×1= 4**

i) పూర్వపదము సంఖ్యావాచకంగా ఉత్తర పదము నామవాచకంగా ఉన్నసమాసం ఏది?

అ) రూపక సమాసం ఆ)ద్వంద్వ సమాసము ఇ)ద్విగు సమాసం ఈ)బహుౖవ్రీహి సమాసం

ii) "దేహాత్మలు" సమాసము రాయండి ?

అ) రూపక సమాసం ఆ)ద్వంద్వ సమాసము ఇ)బహువ్రీహి సమాసము ఈ)పైవేవీ కాదు

iii) ఉపమాన ఉపమేయములకు అభేదం చెప్పిన సమాసం ఏది?

అ)బహువ్రీహి ఆ)రూపక ఇ) ద్వంద్వ ఈ) పైవేవీకాదు.

iv) "పావన చరిత్ర" ఏ సమాసము?

అ) రూపక. ఆ)బహువ్రీహి ఇ)ద్వంద్వ ఈ)పై మూడు

v ) "మోక్షలక్ష్మి" విగ్రహవాక్యం రాయుము.

అ) మోక్షము లక్ష్మిగా కలది	ఆ) మోక్షముయును లక్ష్మీయును

ఇ) మోక్షమనెడిలక్ష్మి.	ఈ) పైవేవీ కావు.

**6) కింది ప్రశ్నలలో నాలుగింటికి సరైన సమాధానములు గుర్తించండి. 4×1=4**

i) అర్థాంతరన్యాసాలంకారంలో ఉండేది

అ) పోలిక.	ఆ) అతిశయం	ఇ) సమర్థన	ఈ) అభేదం

ii) " కంస అంధకాసురులు యుద్ధరంగంలో హరిహారుల చేతిలో హతులయ్యిరి " ------ ఇది ఏ అలంకారం ?

అ) అతిశయోక్తి	ఆ) అర్థాంతరన్యాసాలంకారం	ఇ) క్రమాలంకారం	ఈ) ఉపమాలంకారం

iii) " కలిగిన వాడికి కండపట్టినట్లు ఆ కొమ్మలు పూతపిందెలతో నిండుగా ఉన్నాయి " ------ ఇది ఏ అలంకారం ?

అ) క్రమాలంకారం.	ఆ) ఉపమాలంకారం	ఇ) అతిశయోక్తి	ఈ) అర్థాంతరన్యాసాలంకారం

iv) " దేవదారు శిల్పంలా మెరిసిపోయే ప్రియురాలా ఓ వసుమతీ! ------ ఉపమేయం ఏది ?

అ) శిల్పం.	ఆ) వసుమతి.	ఇ) ప్రియురాలు	ఈ) ఆ , ఇ

v) " క్రమముచే క్రమికాన్వయము కలుగ జెప్పుట "

అ) అతిశయోక్తి	ఆ) యధాసంఖ్యాలంకారం	ఇ) ఉపమ	ఈ) అర్థాంతన్యాసలంకారం

**7. కింది గద్య భాగమును చదివి ప్రశ్నలకు జవాబులను గుర్తించండి. 5×1=5**

అని వీణాకర్ణుడు చెప్పగా విని చూడాకర్ణుడు " తడవులబట్టి యీ యెలుక యిక్కడ నొక లాగ తావు చేసికొని విడువక వాసము చేయుచున్నది. ఇట్లు వసించుటకు నిమిత్తము తెలిసినది కాదు. త్రవ్వి చూచెదగాక " యని చెప్పి యొక గుద్దలితో నేను వసించు వివరము త్రవ్వి చిరకాలోపార్జితమైన నాధనము సర్వము గ్రహించెను. తర్వాత సత్వోత్సాహములు లేక నానాడాహారము సహితము సంపాదించుకోన జాలక దిగులుపడి కృశించి , మెల్ల మెల్ల గా సంచరించుచుండగా జూచి చూడాకర్ణుడిట్లనియే : ధనము గలవాడే బలవంతుడు. ధనము గలవాడే పండితుడు. ధనము సర్వశ్రేయములకు నిదానము, ధనము లేని వాని జీవనమేల? ఈ మూషికము తన ధనము కొలుపోయి కదా తొంటి జవసత్త్వములుడిగి స్వజాతిసామ్యమును బొందెను. అర్థపరిహీనునకు నిరంతరము ఖేదము సంభవించును. నిరంతర ఖేదము వలన బుద్ధిహీనత్వము ప్రాప్తించును. బుద్ధిహీనతవల్ల సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును. ధనవంతునికే పౌరుషమును, మేధాసంపత్తియు, బంధుమిత్రులును కలుగుదురు. పుత్రమిత్రవిరహితుని గృహమును, మూర్ఖుని చిత్తమును శూన్యములు. దారిద్ర్యము సర్వ శూన్యము. దారిద్ర్యము కంటే మరణము మేలు. మరణ మాపాతయాతనావహము . దారిద్ర్యము యావజ్జీవము తీవ్ర వేదనాకారము. ఇంద్రియముల నామమున బుద్ధిని వచోధోరణిని బురుషుడు తోటివాడయ్యు ధనమును బాసిన క్షణముననే లాతివాడగును. ఇది మహాచిత్రము ' అని యాపరివ్రాజకుడు చెప్పగావిని మిక్కిలి ఖిన్నుడనై యిట్లు చింతించితిని.

**ప్రశ్నలు**

i) ధనవంతునికే కలుగునవి ఏవి ?

అ) పౌరుషము , దు:ఖము.	ఆ) మేధాసంపత్తి , పౌరుషము

ఇ) బంధుమిత్రులు , బుద్ధిహీనత్వము	ఈ) పుత్రమిత్రులు , దారిద్ర్యము

ii) స్వజాతిసామ్యమును పొందినది ఎవరు ?

అ) చూడాకర్ణుడు	ఆ) వీణాకర్ణుడు	ఇ) మూషికము	ఈ) ధనవంతుడు

iii) పరివ్రాజకుడు ఎవరు?

అ) మూషికము	ఆ) చూడాకర్ణుడు	ఇ) వీణాకర్ణుడు	ఈ) చూడాకర్ణుడు , వీణాకర్ణుడు

iv) పై వాక్యములు ఎవరు అన్నారు ?

అ) చూడాకర్ణుడు	ఆ) వీణాకర్ణుడు	ఇ) మూషికము	ఈ) అ , ఆ

v) సర్వశూన్యము అనదగినది ఏది ?

అ) మూర్ఖునిచిత్తము	ఆ) పుత్రమిత్రవిరహితుని గృహము

ఇ) దారిద్ర్యము.	ఈ) మేధాసంపత్తి.

**8. కింది పద్యమును చదివి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయుము.** **5×1=5**

ఓ మునీశ్వర !వినవయ్య యున్న యూరు
గన్న తల్లియు నొక్క రూపన్న రీతి
యటు విశేషించి శివుని యర్ధాంగలక్ష్మీ
కాశి ; యివ్వీటిమీద నా గ్రహము దగునా"

i) పై పద్యము లోని అలంకారం ఏది ?

అ) రూపకాలంకారం ఆ) అతిశయోక్తి ఇ) ఉపమాలంకారం ఈ) క్రమాలంకారం

ii) ఈ పద్య పాదము లో మునీశ్వర అంటే ఎవరు?

అ) వేదవ్యాసుడు ఆ)విశ్వామిత్రుడు ఇ)వాల్మీకి ఈ)జమదగ్ని

iii) ఈ మాటలను ఎవరు పలికారు?

అ) వేదవ్యాసుడు ఆ)పరమేశ్వరుడు ఇ)పార్వతి ఈ)వాల్మీకి

iv) అర్ధాంగి------- పర్యాయపదం రాయండి.

అ) భార్య, పత్ని ఆ) శ్రీమతి , ఇంతి ఇ) కళత్రము , సతి ఈ) అ , ఇ

v) ఈ పద్యం ఏ పాఠ్యాంశం లోనిది?

అ) మాతృభావన ఆ) భిక్ష ఇ) శతకమధురిమ. ఈ) సముద్రలంఘనం

**9. కింది వాటికి సరైన జవాబులను గుర్తించండి.** **4×1=4**

i) తామరతంపరగా

అ) తక్కువగా ఆ) ఎక్కువగా ఇ) ఎత్తుగా ఈ) పొట్టిగా

ii) కడుపులో చల్ల కదలకుండా ఈ జాతీయాని కి అర్ధం

అ) కడుపులో చల్లగా ఉండటం. ఆ) మిక్కిలి శ్రమ పడుతూ ఉండటం

ఇ) ఏమాత్రం పట్టించుకోకుండా ఉండటం ఈ) ఏ మాత్రం శ్రమ లేకుండా ఉండటం

iii) పెట్టని కోట:---

అ) చక్కగా నిర్మించిన. ఆ) సహజముగా ఏర్పడినది.

ఇ) గోడకట్టినట్లుగా ఈ) ప్రాచీనకాలంలో కట్టినది

iv) తంతే బూరెల బుట్టలో పడ్డట్టు

అ) ఆపదలో అదృష్టం కలిసి రావటం ఆ) కష్టం మీద కష్టం రావటం

ఇ) కష్టంలో దురదృష్టం కలగటం ఈ) దురదృష్టం మీద దురదృష్టం రావటం

v) " సభకు విపరీతంగా జనం వచ్చారు " అనే అర్ధంలో వాడే జాతీయం ఏది?

అ) కుండపోతగా ఆ) గుంపులు గుంపులుగా ఇ) ఇసుక వేస్తే రాలనంతగా ఈ) చాలా ఎక్కువగా

## భాగము - సి

**10. కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4=4**

i) మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా! ఎందుకు?

ii) వృద్ధుడు ప్రయోజకుడైనా యువకుని మధ్య ఉన్న సంబంధం, అనురాగం ఎలాంటిది? వాటిని గూర్చి మీ సొంత మాటల్లో వివరించండి.

**11. కింది వానిలో రెండింటికి అర్థ సందర్భములు వ్రాయండి.** **2× 2=4**

i) " దీనికేమైనను నిమిత్తము లేక మానదు"

ii) " అవి గోరంత దీపాలే కావచ్చు. ఏనాటికో ఒకనాటికి అవి కొండంత వెలుగునిస్తాయి"

iii) " ప్రతి వాళ్ళు ప్రశ్నించారు చరిత్రను మార్చటానికి "

iv) " అన్నాయ్ ఈ లెక్క చెప్పి పడుకో "

**12. కింది పద్యములలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.** **1×6=6**

i) ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంధభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్.

ii) శివరాజంతట మేల్ముసుంగు దెరలో స్నిగ్ధాంబుధచ్ఛాయలో
నవ సౌధామిని బోలు నా యవన కాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వారగ జూచి పల్కె వనితారత్నంబులీ భవ్య హైం
దవ భూజంగమ పుణ్య దేవతలు మాతా తప్పు సైరింపుమీ

**13. కింది వానిలో రెండింటికి అర్థ సందర్భములు వ్రాయండి.** **2× 2=4**

i) " ఒక మహారవంబు ఉదయింపన్"

ii) " పెరుగు తాలిమినీయదే వెన్న"

iii) " నీ కనులయందు దాల్మి సారింపుమీ"

iv) "కట్ట కట్టుకుని దూసుకొని పోయి కట్టుకొనిపోయేదేమిటని"

**14. కింది ప్రశ్నలలో ఒకదానికి జవాబు రాయండి.** **1×4=4**

i) ' మాతృభావన ' పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని వివరించండి?

ii) మానవచరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది ?

**15. కింది ప్రశ్నల లో రెండు ప్రశ్నలకు జవాబులు రాయుము.** **2×4=8**

i) రామ సుగ్రీవుల మైత్రి వివరించండి.

ii) సీత జాడను కనుగొన్న వృత్తాంతం తెలపండి?

iii) రామాయణం మనకందించే జీవనమూల్యాలు రాయుము.

iv) రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని సంరక్షించిన విధం రాయండి.

**భాగము - డి**

**16. ఈ క్రింది లేఖలలో ఒక దాని గురించి రాయండి.** **1× 4=4**

i) 'దేశానికి వెన్నెముక రైతు' రైతు సమస్యలను నివారించమని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వ్రాసినట్లుగా లేఖ రాయండి.

ii) రక్తదాన ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి.

**17. కింది వానిలో ఒకదానికి రెండు వందల పదాలు మించకుండా వ్యాసం రాయండి.** **1×6=6**

i) పర్యావరణ పరిరక్షణ ii) విద్యార్థులు – రాజకీయాలు

iii) జాతీయ సమైక్యత. iv) అవినీతి నిర్మూలన

***